పోరాడే అభ్యర్థులను గెలిపించండి

సిపిఎం ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజాశక్తి-యంత్రాంగం

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలపై పోరాడే వామపక్షాల అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సిపిఎం అభ్యర్థులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతున్నారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపికి, ఆ పార్టీకి మద్దతిస్తోన్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని కోరారు.

కర్నూలు జిల్లా కల్లూరులో సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ... పాణ్యం నియోజకవర్గంలో ఎవరు అధికారంలో ఉన్నా అభివృద్ధి ఆమడదూరంలో నిలిచిందన్నారు. అధికారమన్నది ప్రజాసేవకే తప్ప స్వార్థం కోసం కాదన్నారు. పాలకులు అవినీతి అంధకారంలో కూరుకుపోయారని విమర్శించారు. దౌర్జన్యాలు, కబ్జాలకు తెగబడ్డారన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేసిన చరిత్ర సిపిఎంకే ఉందన్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీకర్‌సెక్షన్ కాలనీ, శ్రీరామ్‌నగర్, రామకృష్ణనగర్, తదితర అర్బన్ ప్రాంతాల్లో జిల్లా, రాష్ట్ర నాయకులు బృందాలుగా ఏర్పడి ప్రచారం చేశారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, తదితరులు పాల్గొన్నారు. గౌస్‌దేశాయ్ గెలుపును కాంక్షిస్తూ కళాకారులు కల్లూరులో ప్రచారం నిర్వహించారు. వారు పాడిన ఎన్నికల ప్రచార గీతాలు ప్రజలను ఆలోచింపజేశాయి. దరువు, నృత్యాలతో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది.

గుంటూరు జిల్లా మంగళగిరిలో సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు ఇంటింటి ప్రచారం చేపట్టారు. మంగళగిరి పట్టణంలోని రత్నాలచెరువు, పాత మంగళగిరి, కొత్తపేటలోని పలు వార్డుల్లో ప్రచారం సాగింది. స్థానికులు పలువురు జొన్న శివశంకరరావుకు స్వాగతం పలికి మద్దతు తెలిపారు. అభ్యర్థి శివశంకరరావు ఓ ఇస్త్రీ బండి వద్ద బట్టలు ఇస్త్రీ చేసి ఓటర్లను ఆకర్షించారు. తాడేపల్లిలోని బోసుబొమ్మ సెంటర్, కెఎల్ రావు కాలనీ తదితర ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా శివశంకరరావును, గుంటూరు ఎంపిగా జంగాల అజయ్‌కుమార్‌ను గెలిపించాలని నాయకులు కోరారు.

కర్నూలు జిల్లా కల్లూరులో ప్రచారం నిర్వహిస్తున్న గౌస్‌దేశాయ్

కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వామపక్ష నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. గన్నవరం నియోజకవర్గంలో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చే ఎర్రజెండా అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గం పరిధిలోని బానోజీతోట, అజిమాబాద్, జోగవానిపాలెం, అక్కిరెడ్డిపాలెం, దశమకొండ, సుందరయ్య కాలనీ, ఫకీర్‌తక్యా ప్రాంతాల్లో సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడును గెలిపించాలని కోరుతూ పార్టీ కార్యకర్తలు ప్రచారం చేపట్టారు. అల్లూరి జిల్లా చింతూరు మండలం తుమ్మల గ్రామంలో సిపిఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి పి.అప్పలనర్స, రంపచోడవరం అసెంబ్లీ అభ్యర్థి లోతా రామారావు గెలుపును కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన కళారూపాల శిక్షణ శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ పాటలు, కళారూపాల ద్వారా సిపిఎం అభ్యర్థుల గెలుపు ఆవశ్యతకను తెలియజేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు.

ఎటపాక మండలం రాఘవపురంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోట్ల సిపిఎం నాయకులు ప్రచారం చేపట్టారు. దేవీపట్నం, అడ్డతీగల మండలాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలోని తాడికొండ, లుంబేసు పంచాయతీల్లోని చాపరాయి, జంగిడిభద్ర, లుంబేసు, గొడుగూడ, లప్పటి, మూలజమ్ము, కప్పలవలస గ్రామాల్లో సిపిఎం అభ్యర్థి మండంగి రమణ ప్రచారం నిర్వహించారు. తమను చట్టసభలకు పంపిస్తే ప్రజా సమస్యలపై గళమెత్తుతామని తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ సత్యనారాయణ పురం, మైపాడు రోడ్డు, తదితర ప్రాంతాల్లో సిపిఎం నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థి మూలం రమేష్ ప్రచారం నిర్వహించారు. పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న తమను గెలిపించాలని కోరారు.

హెడ్‌క్వార్టర్స్ వీడి వెళ్లొద్దు

- కార్యదర్శులు, హెచ్ఒడిలకు ప్రభుత్వం ఆదేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉన్నతాధికారులు ఎవరూ పాలనా ప్రధాన కేంద్రాన్ని వీడి వెళ్లరాదంటూ సాధారణ పరిపాలనశాఖ సర్క్యులర్ జారీ చేసింది. అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతోపాటు శాఖాధిపతులు కూడా ముందస్తు సమాచారం, అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ వీడి వెళ్లరాదని ఆ ఆదేశాల్లో పేర్కొంది. కార్యదర్శుల నుంచి ప్రత్యేక ప్రధాన కార్యదర్శుల వరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అనుమతి తీసుకోవాలని, శాఖాధిపతులు తమ శాఖల కార్యదర్శుల నుంచి అనుమతి తీసుకోవాలని ఆ సర్క్యులర్‌లో తెలిపింది.

సిపిఎం అభిమాని వీరంరాజు మృతి

- నేడు స్వగ్రామంలో అంత్యక్రియలు

ప్రజాశక్తి-పంగులూరు (బాపట్ల జిల్లా)

సిపిఎం అభిమాని జొన్నలగడ్డ వీరంరాజు (70) శుక్రవారం మృతి చెందారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయన చికిత్స పొందుతూ గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. వీరంరాజు చిన్నప్పటి నుంచి వామపక్ష భావజాలం కలవారు. బాపట్ల జిల్లా పంగులూరు మండలం బైటమంజులూరు గ్రామం ఆయన స్వగ్రామం. వీరంరాజుకు భార్య వెంకటరమణ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రెండో కుమార్తె పద్మ.. ప్రజాశక్తి దినపత్రిక 'స్నేహ' డెస్క్‌లో సబ్‌ఎడిటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అల్లుడు అనిల్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. శనివారం బైటమంజులూరులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. వీరంరాజు మృతికి ప్రజాశక్తి ఎడిటర్ బి. తులసీదాస్, సిజిఎం వై. అచ్యుతరావు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



పోస్టల్ బ్యాలెట్ జారీలో సందిగ్ధత తొలగించాలి

- సిఇఒకు బొప్పరాజు వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోస్టల్ బ్యాలెట్ జారీ ప్రక్రియలో అధికారుల మధ్య నెలకొన్న సందిగ్ధత తొలగిస్తూ స్పష్టమైన సూచనలు చేయాలని ఎన్నికల కమిషన్‌కు ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఎపిజెఎసి అమరావతి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సిఇఒ ముఖేష్‌కుమార్ మీనాను ఎపిజెఎసి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు నేతృత్వంలో ప్రతినిధుల బృందం పలిశెట్టి దామోదర్, కె రమేష్‌కుమార్, వివి మురళీకృష్ణనాయుడు కలిసి వినతిపత్రం అందజేశారు. రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది, అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, అవి నిరూపణ కాకపోయినప్పటికీ నిజాయతీగా పనిచేసే ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యం కోల్పోయే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్లను వారి సొంత నియోజకవర్గంలో ఏర్పాటు చేసి ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వేయానికి వీలుగా మే నెల మొదటి వారంలో స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను ప్రకటించి, వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే అవకాశం కల్పించాలని సిఇఒను కోరారు.

మహారాజశ్రీ శ్రీకాళహస్తి XII Adl జడ్జి కోర్టులో
O.S.No.112/2023

Between:
T.Bala Subramanyam ...Plaintiff
And
V.V.L.Narayana Murthy ...Defendant
To
V.V.L.Narayana Murthy, S/o. V.R.Bramhananda Sharma, D.No.32-4-5, Anjamma Street, 102, Royal Residency, B Block, Moghalrajpuram, Vijayawada.

SUIT SUMMANCE

పై నెంబరు దావాను బాండు బాపతుగాను దావా సమను నిమిత్తం వాయిదా 22.04.2024 యున్నది. కావున ప్రతివాదిపై తెలిపిన తేది ఉదయం గం॥ 10:30ని॥లకు పై కోర్టులో వ్యక్తిగతంగా గానీ, లేదా లాయర ద్వారా గానీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపవలయెను. లేనిచో పై కోర్టువారు పరోక్షముగా నిర్ణయం తీసుకొనబడును.

వాయిదా తేది: 22.04.2024

A.Sudhakar, B.A., B.L.,
Advocate, Gopalavanam, Srikalahasti
Cell: 99440425335
మరియు **ఎ.వంశీ మోహన్ క్రిష్ణ,** B.A., B.L.,
అడ్వకేట్, వాది తరపు న్యాయవాది.

ఫారం-సి
బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీలోని రూల్ 9(1) ప్రకారం (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటి ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019) క్రింద)

మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
సిహెచ్.రవీంద్ర బాబు యొక్క రుణగ్రహీతల క్రద్ధ వహించుట.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సిపి(ఐబి) నెం.223/123/హెచ్‌డిబి/2023లో 15-04-2024న (18-04-2024న కాపీ అందుబాటులోకి వచ్చింది) శ్రీ.సిహెచ్. రవీంద్ర బాబు తండ్రి సిహెచ్.అదెయ్య, ఇ.నెం. 8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, టిఎస్-500073 (బ్యాంక్రప్ట్ యొక్క చివరగా తెలిసిన చిరునామా) వారికి వ్యతిరేకంగా బ్యాంక్రప్టసీ ప్రాసెస్‌ను ప్రారంభించుటకు కోర్టులోని సెక్షన్ 60 క్రింద బ్యాంక్రప్టసీ కేసులో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించింది.

సిహెచ్.రవీంద్ర బాబు యొక్క రుణదాతలను రుజువులతో తమ క్లెయిమ్‌లను 27-04-2024న లేదా అంతకు ముందు (అనగా, పబ్లిక్ నోటీసు జారీచేసిన తేదీ నుండి ఏడు రోజులలోపు) ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌ఆర్ ఈడెన్‌రోడ్ నెం:2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 లోని బాంక్రప్టసీ ట్రస్టీకి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. ఇ-మెయిల్: irppgchadalavada@gmail.com

రుణదాతలు వారి క్లెయింలను సమర్పించుటకు చివరి తేది.27-04-2024. రుణదాతలను వారి క్లెయింలను ఎలక్ట్రానికల్లీ రూపంలో లేదా నేరుగా లేదా రిజిస్టర్డు పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించాలి. అదనపు వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్రసం.	బ్యాంక్రప్ట్ యొక్క వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	సిహెచ్.రవీంద్ర బాబు
2.	బ్యాంక్రప్ట్‌చిరునామా	ఇ.నెం.8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073
3.	బ్యాంక్రప్టసీ ప్రారంభ తేది	15.04.2024 (18.04.2024న కాపీ అందుబాటులోకి వచ్చింది)
4.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	27.04.2024
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	ఎం.మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డులో నమోద చేసినట్లు బ్యాంక్రప్టసీ ట్రస్టీ పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. E-mail: irppgchadalavada@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్‌బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియుఏదేని ఇతర వర్తించు చట్టాలలోని నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుతోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.

మాలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
సిహెచ్.అదెయ్య విషయంలో, మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క పిజి
Reg.No:IBBI/IPA-001/IP-P00843/2017- 2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 29-10-2024 వరకు చెల్లుబాటు
Mob No: 9848271555
తేది: 20-04-2024, ప్రదేశం: హైదరాబాద్

హైకోర్టు న్యాయవాదుల సంఘానికి 30న ఎన్నికలు

ప్రజాశక్తి-అమరావతి

ఎపి హైకోర్టు న్యాయవాదుల సంఘానికి ఈ నెల 30న ఎన్నికలు జరగనున్నాయి. శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాది చిత్తరపు రఘు, యు వేణుగోపాలరావు, కె చిదంబరం, ఉపాధ్యక్ష పదవికి రంగారెడ్డి, కృష్ణారెడ్డి, పి రామన్ పోటీలో ఉన్నారు. ప్రధాన కార్యదర్శి పదవికి నలుగురు పోటీలో ఉన్నారు. ఇతర పదవులన్నింటికీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 30న ఓటింగు పూర్తయ్యాక ఫలితాలు వెలువరిస్తామని ఎన్నికల అధికారి కోదండరామిరెడ్డి చెప్పారు.

ఫారం-సి
బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీలోని రూల్ 9(1) ప్రకారం (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటి ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019) క్రింద)

మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
సిహెచ్.హరనాథ బాబు యొక్క రుణగ్రహీతల క్రద్ధ వహించుట.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సిపి (ఐబి) నెం.227/123/హెచ్‌డిబి/2023లో 15-04-2024న (18-04-2024న కాపీ అందుబాటులోకి వచ్చింది) శ్రీ.ఎం.హరనాథ బాబు, తండ్రి శ్రీ.ప్రమధామయ్య, 4వ లేన్, విద్యానగర్, కొత్తపేట, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522647 (బ్యాంక్రప్ట్ యొక్క చివరగా తెలిసిన చిరునామా) వారికి వ్యతిరేకంగా బ్యాంక్రప్టసీ ప్రాసెస్‌ను ప్రారంభించుటకు కోర్టులోని సెక్షన్ 60 క్రింద బ్యాంక్రప్టసీ కేసులో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించింది.

ఎం.హరనాథ బాబు యొక్క రుణదాతలను రుజువులతో తమ క్లెయిమ్‌లను 27-04-2024న లేదా అంతకు ముందు (అనగా, పబ్లిక్ నోటీసు జారీచేసిన తేదీ నుండి ఏడు రోజులలోపు) ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌ఆర్ ఈడెన్ రోడ్ నెం:2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 లోని బాంక్రప్టసీ ట్రస్టీకి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. ఇ-మెయిల్: irppgchadalavada@gmail.com

రుణదాతలు వారి క్లెయింలను సమర్పించుటకు చివరి తేది.27-04-2024. రుణదాతలను వారి క్లెయింలను ఎలక్ట్రానికల్లీ రూపంలో లేదా నేరుగా లేదా రిజిస్టర్డు పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించాలి. అదనపు వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్రసం.	బ్యాంక్రప్ట్ యొక్క వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	ఎం.హరనాథ బాబు
2.	బ్యాంక్రప్ట్‌చిరునామా	4వ లేన్, విద్యానగర్, కొత్తపేట, వినుకొండ గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522647
3.	బ్యాంక్రప్టసీ ప్రారంభ తేది	15.04.2024 (18.04.2024న కాపీ అందుబాటులోకి వచ్చింది)
4.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	27.04.2024
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	ఎం.మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డులో నమోద చేసినట్లు బ్యాంక్రప్టసీ ట్రస్టీ పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్‌ఎస్‌ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. E-mail: irppgchadalavada@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్‌బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియుఏదేని ఇతర వర్తించు చట్టాలలోని నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుతోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.

మాలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
సిహెచ్.అదెయ్య విషయంలో, మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క పిజి
Reg.No:IBBI/IPA-001/IP-P00843/2017- 2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 29-10-2024 వరకు చెల్లుబాటు
Mob No: 9848271555
తేది: 20-04-2024, ప్రదేశం: హైదరాబాద్

బిజెపికి ఊడిగం చేస్తున్న టిడిపి, వైసిపి

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి- ఆలూరు (కర్నూలు)

ఆంధ్రప్రదేశ్‌కు పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి రాష్ట్రానికి అన్ని విధాలుగా అన్యాయం చేసిన బిజెపికి టిడిపి, వైసిపి ఊడిగం చేస్తున్నాయని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. ఎపి న్యాయ్‌యాత్రలో భాగంగా శుక్రవారం కర్నూలు జిల్లా ఆలూరు పాత బస్టాండ్ ఆవరణంలో, ఆదోని, ఎమ్మిగనూరులో సభ నిర్వహించారు. అంతకు ముందు వైఎస్ షర్మిలకు కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఆయా సభల్లో ఆమె మాట్లాడుతూ.. మద్దతు ధరల స్థిరీకరణ కోసం రూ. మూడు వేల కోట్లు, పంట నష్టపరిహారం కోసం రూ. రూ.నాలుగు వేల కోట్ల నిధి ఏర్పాటు చేస్తామని చెప్పి అన్నదాతలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారని విమర్శించారు. ఆలూరు నియోజకవర్గంలో వేదవతి, నగరడోన రిజర్వాయర్ నిర్మిస్తానని మాటిచ్చిన సిఎం కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యారని వివరించారు. రాష్ట్రమంతా వైసిపి మాఫియా రాజ్యమేలుతోందన్నారు. ఎక్కడ చూసినా మద్యం మాఫియా, మట్టి మాఫియా, ఇసుక మాఫియా చెలరేగిపోతోందని విమర్శించారు. రైతును వైఎస్ఆర్ రాజును చేస్తే.. వైసిపి హయాంలో రైతు అప్పుల పాలయ్యారని తెలిపారు. వైసిపికి ఓటు వేస్తే డ్రైనేజీలో వేసినట్టేనన్నారు. ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబం పేకాట, భూ కబ్జాలు, మద్యం, ఇసుక దందాలతో అభివృద్ధి చెందిందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి, యువత ఉద్యోగాల కోసం కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కర్నూలు ఎంపి అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్, సిపిఎం నాయకులు కెపి.నారాయణ స్వామి, పి.హనుమంతు, సిపిఐ నాయకులు భూపేష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆలూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

కడప కోర్టు తీర్పుపై హైకోర్టుకు వెళతా : సునీత

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య గురించి మాట్లాడకూడదని కడప కోర్టు ఇచ్చిన తీర్పుకు సవాల్ చేస్తూ హైకోర్టుకు వెళ్తానని వివేక కుమార్తె డాక్టర్ వైఎస్ సునీత తెలిపారు. వైఎస్ఆర్ జిల్లా పులివేందులలో ఇంటింటి ప్రచారం సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. వివేక హత్య కేసులో నిందితులైన వైసిపి నాయకులు తనను ఏదో ఒక రకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పులివెందులలో తాను ప్రచారం చేయకుండా కేసులు వేస్తున్నారన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలు మాత్రమే వివేకా హత్య గురించి మాట్లాడకూడదని కోర్టు తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయం కాదన్నారు. వైసిపితో న్యాయ పోరాటం చేస్తున్నానని, ఐదేళ్లుగా తన తండ్రి హత్య కేసులో పోరాటం చేస్తూనే ఉన్నానని, ఇప్పటివరకు తనకు ఎలాంటి న్యాయమూ జరగలేదని చెప్పారు. న్యాయపోరాటం చేస్తూ ప్రతి ఇంటికీ రాలేకపోతున్నానని, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలకు ఓటు వేయాలని కోరారు.

వటపత్రశాయిగా కోదండరాముడు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం వటపత్రశాయి అలంకారంలో స్వామివారు దర్శనమిచ్చారు. ఉదయం ఎనిమిది గంటల నుండి వైభవంగా స్వామివారి ఊరేగింపు జరిగింది. కేరళ వాయిద్యాలు, చెక్కభజనలు, కోలాటాలతో, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా నిర్వహించారు. అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం శ్రీమహావిష్ణువు మర్రి ఆకుపై తేలియాడుతూ చిన్న శిశువుగా కుడికాలి బొటనవేలిని నోటిలో పెట్టుకుని ఆస్వాదిస్తుంటారు. ఈ ఘట్టాన్ని గుర్తుచేస్తూ శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరాముడు కనువిందు చేశారు. అన్నమయ్య తన సంకీర్తనల్లో వటపత్రశాయిని చక్కగా వర్ణించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు. రాత్రి శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీరాముడు సింహవాహనంపై దర్శనమిచ్చారు.

మహిళల కోసం 'హెల్త్ పవర్' బీమా ప్లాన్

- ప్యూచర్ జనరాలి ఆవిష్కరణ

న్యూఢిల్లీ : వివిధ దశలలో మహిళల వైద్య అవసరాలను తీర్చడానికి ఫ్యూచర్ జనరల్ ఇన్యూరెన్స్ కంపెనీ 'హెల్త్ పవర్' పేరుతో కొత్త పాలసీని ఆవిష్కరించినట్లు తెలిపింది. క్యాన్సర్, యుక్తవయస్సు, మెనోపాజ్ సంబంధిత రుగ్మతలు తదితర సమగ్ర ఆరోగ్య బీమా ప్లాన్ అని పేర్కొంది. అండాల నిల్వ, మూలకణాల నిల్వ, నవజాత శిశువు లోపానికి లంప్సమ్ ప్రయోజనం, నర్సింగ్ కేర్, సీనియర్ కేర్, ఎముకలను బలోపేతం చేసే ఇంజెక్షన్లు, జాయింట్ ఇంజెక్షన్లు, గర్భధారణ కవర్‌తో సహా అనేక మెరుగుపర్చబడిన మెటర్నిటీ ప్రయోజనాలు ఇందులో ఉన్నాయని ఫ్యూచర్ జెనరాలి ఇండియా ఇన్సూరెన్స్ ఎండి, సిఇఒ అనూప్ రౌ పేర్కొన్నారు.

విప్రోలో తగ్గిన 24,516 మంది ఉద్యోగులు

బెంగళూరు : ఐటి కంపెనీల్లో కొత్త ఉద్యోగ నియామకాలు తగ్గిపోగా.. మరోవైపు ఉన్న వారిని వేలల్లోనే తీసేసినట్లు తెలుస్తోంది. దేశంలోనే నాలుగో అతిపెద్ద ఐటి కంపెనీ విప్రోలో ఏడాదిలో 9.5 శాతం ఉద్యోగులు తగ్గారు. ఆర్థిక సంవత్సరం 2023-24లో ఆ సంస్థలో నికరంగా 24,516 మంది ఉద్యోగులు తగ్గిపోయారు. దీంతో 2024 మార్చి ముగింపు నాటికి 2,58,570 నుంచి 2,34,054 మంది ఉద్యోగులక